అన్నదానం

చంపాపేట, నవంబర్ 1: అన్నదానం చేద్దాం, మాన వత్వాన్ని చాటుదామని శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి అన్న ప్రసాద వితరణ కమిటీ చైర్మన్ భగవాన్‌జీ అన్నారు. శుక్రవారం మాతా అన్నపూర్ణేశ్వరి అన్నదాన వితరణ కమిటీ ఆధ్వర్యంలో సుమారు 500 మందికి అన్నదానం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్బీనగర్ యూత్ అధ్యక్షుడు రవిముదిరాజ్, సుశీల్‌కుమార్, సంతోష్‌లడ్డ, ప్రవీణ్, ఘనసాల చింటు, ఆడేళ్ల రాజు, అందేకార్ వెంకటేశ్, టింగ్‌లికర్ రాజేశ్, శాన్వాస్, రమేశ్ ముదిరాజ్, శ్రీనునాయక్, సంతోష్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, జమాల్‌పూర్ హరిలాల్, మనోహర్, కర్నాటి సాయి, చందు, రాదేకుమార్, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

దీపావళి పండుగ సందర్భంగా టీపీపీసీ మెంబర్ దేప భాస్కర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంద జేసి శాలువాతో సత్కరించి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ నాయకుడు పున్న నిర్మలా గణేశ్‌నేత, నాయకులు పిట్ట హరినాథ్‌రెడ్డి, సురేశ్ కుమార్, గట్ల రవీంద్ర, ఎస్.కె.మహ్మద్, దుర్గా ప్రసాద్, వెంక టేశ్వర్లు, జగన్నాథం, మహేందర్, ఎల్లన్న తదితరులు .

–ఆర్కేపురం, నవంబర్ 1

గోడౌన్‌లో మంటలు

ఎల్బీనగర్, నవంబర్1: దీపావళి సందర్భంగా చైతన్యపు రిలోని ఓ సోఫా తయారీ గోడౌన్‌లో పటాకులు కాల్చిన నేప థ్యంలో మిరుగులతో మంటలు లేచి అగ్ని ప్రమాదం సంభ వించింది. గోడౌన్‌లో ఆస్తినష్టం జరిగింది. ప్రమాద సమ యంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరగలేదు. సమాచారం తెలిసిన వెంటనే అగ్ని మాపక సిబ్బంది సంఘ టన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. అదే విధంగా మోహన్‌నగర్ శృంగేరీ కాలనీ రోడ్ నెంబర్ 1లోని ఖాళీ స్థలంలో పటాకులు కాల్చడంతో వచ్చి అక్కడ పేరుకుపోయిన చెత్తలో పడి మంటలు అంటుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు.

3న ఉచిత వివాహ పరిచయ వేదిక

కాచిగూడ,నవంబర్ 1: ఉచిత వివాహ పరిచయ వేదిక లను సద్వినియోగం చేసుకోవాలని విశ్వకర్మ ఫౌం డేషన్ వ్యవ స్థాపకుడు అడ్డూరి రవీంద్రాచారి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం విశ్వకర్మ ఫౌండేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ..విశ్వబ్రాహ్మణ యువతి, యువకుల కోసం ఈ నెల 3న వరంగల్‌లోని భద్రకాళి టెంపుల్ రోడ్డు శ్రీ పోతులూరి వీరబ్ర హ్మేంద్రస్వామి దేవాలయంలో వివాహ పరిచ య వేదికను నిర్వహించనున్నట్లు పే ర్కొన్నారు.

ఘనంగా సదర్ సమ్మేళనం

ఎల్బీనగర్, నవంబర్1: జైయాదవ్, జై మాధవ్ నినాదాలతో కొత్తపేట గ్రామం మార్మోగింది. యాదవ్‌ల సదర్ వేడుకలు కొత్తపేట యాదవ సంఘం ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. కొత్తపేట యాదవ సంఘం ఆధ్వర్యంలో 37 సంవత్సరాలుగా యాద వులు దీపావళి పర్వదినం రోజున సదర్ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. అందులో భాగంగా కొత్తపేట యాదవ సంఘం అధ్యక్షుడు తోట శ్రీనివాస్ యాదవ్‌తో పాటుగా యాదవ సంఘం నాయకుల నేతృత్వంలో సదర్ సమ్మేళనం కోసం కొత్తపేట మారు తీనగర్ కూడలి వేదికగా మారింది. భారీగా ఏర్పాటు చేసిన వేదికపై నుంచి యాదవ సంఘం ప్రతినిధులు దున్నలను సుందరంగా అలంకరించి నృత్యాలు, బ్యాండ్ మేళాలతో వేదిక వద్దకు తీసుకుని రాగా వారిని వేదికపై నుంచి నాయకులు ఆహ్వానించి వారికి బహు మతులను, షీల్డ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆర్కేస్ట్రా ద్వారా పాటలతో యాదవుల నృత్యాలతో ఆ ప్రాంతం మార్మోగింది. దున్నపోతులను నృత్య విన్యాసాలతో సభా ప్రాంగణానికి తరలివచ్చి సదర్ సంబరాన్ని మరింత రక్తి కట్టించారు. రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, శంకర్ యాదవ్, పవన్‌కుమార్, ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ లింగాల నాగేశ్వర్‌రావు, మాజీ కార్పొ రేటర్ వజీర్ ప్రకాశ్ గౌడ్, గడ్డిఅన్నారం మున్సిపల్ మాజీ ఫ్లోర్‌లీడర్ బద్దుల వెంకటేశ్ యాదవ్ తదితరులు సదర్ సమ్మేళనంలో పాల్గొనగా వారిని కొత్తపేట యాదవ సంఘం అధ్యక్షుడు తోట శ్రీనివాస్ యాదవ్, తోట కృష్ణ యాదవ్, దర్గ వెంకటేశ్ యాదవ్, తోట సురేశ్ యాదవ్, శంకర్ యాదవ్, గోపాల్ యాదవ్, మధుయాదవ్, మల్లికార్జున్ యాదవ్, తోట మహేశ్ యాదవ్ తదితరులు సన్మానించారు. ఈ కార్యక్ర మంలో కొత్తపేట గ్రామంలోని యాదవులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



కొత్తపేట సదర్ సమ్మేళనంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, శ్రీనివాస్‌యాదవ్

సదర్ సమ్మేళనంలో పాల్గొన్న యాదవ సంఘం ప్రతినిధులు

ఐక్యతకు ప్రతీక సదర్ ..

యాదవుల ఐక్యతకు ప్రతీక సదర్ సమ్మేళనమని రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ అన్నారు. కొత్తపేట యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్‌యాదవ్ మాట్లా డుతూ సదర్ సమ్మేళనం నగర శివారు ప్రాంతాలతో పాటుగా నగరంలో ఎంతో వైభవంగా జరుపుకుంటా రని అన్నారు. యాదవులంతా ఐకమత్యంతో అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. ఎమ్మెల్సీ బొగ్గా రపు దయానంద్ గుప్తా మాట్లాడుతూ యాదవుల సదర్ సమ్మేళనం దీపావళి పండుగకే శోభ తెచ్చింద న్నారు. యాదవుల అభ్యున్నతి కోసం తాము ఎల్లవే లలా సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా కొత్తపేట యాదవ సంఘం అధ్యక్షుడు తోట శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కొత్తపేట గ్రామంలో యాద వుల ఐక్యతను చాటుతూ 37 సంవత్సరాలుగా సదర్ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో యాదవ సంఘం నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

శ్రీపురం కాలనీ ఫేజ్2 పార్కును పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం, నవంబర్ 1 : ఇంటితో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సూచించారు. శుక్రవారం డివిజన్‌లోని శ్రీపురం కాలనీ ఫేజ్2 లో ఆయన పర్యటించారు. స్థానికులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్కులో చెత్త పేరుకుపోయిం దని, వెంటనే శుభ్రం చేయాలని పారిశుధ్య సిబ్బందికి సూచించారు. పార్కులో అసాం ఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. చెత్త నిర్వహణలో ప్రజలు సహకరించాలని కోరారు. తడి, పొడి చెత్తలను వేరుగా నిల్వ ఉంచి ఆటో, రిక్షాల్లో వేయాలన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉన్న ప్పుడే మనం కూడా ఆరోగ్యంగా ఉంటామ న్నారు. కాలనీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ఉపా ధ్యక్షుడు సికిందర్ రెడ్డి, విటల్‌రెడ్డి, జంగయ్య గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, మాధవరెడ్డి, పురుషో త్తంరెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.

అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం

హయత్‌నగర్, నవంబర్ 1 : ప్రమాదవ శాత్తు అపార్ట్‌మెంట్‌లో మంటలు చెలరేగి వ్యక్తికి గాయాలైన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వినాయ కనగర్ కాలనీలో పిన్నింటి సత్తిరెడ్డికి చెందిన అపార్టుమెంట్ మొదటి అంతస్తులో శుక్ర వారం తెల్లవారుజామున మంటలు చెలరే గాయి. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన అనిల్ సుహాని అగ్నిప్రమాదంలో చిక్కుకుని చేతులకు గాయాలయ్యాయి. వెంటనే సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పి వేశారు. మంటల్లో గాయపడిన అనిల్ సుహా నిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

ఎమ్మెల్యేతోనే రిజిస్ట్రేషన్ల సమస్యకు పరిష్కారం

వనస్థలిపురం, నవంబర్ 1 : బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కాలనీల రిజిస్ట్రేషన్‌ల సమస్య ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితోనే పరిష్కారమవుతుందని బీఆర్ఎస్ యూత్ జిల్లా అధ్యక్షుడు మాధవరం నర్సింహారావు అన్నారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇక్కడ పోటీ చేసేదాక ఎల్బీన గర్ సరిహద్దులు కూడా తెలియని మధుయాష్కీకి సమస్యలపై అవగాహన ఎలా ఉంటుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 118జీవోను తీసుకువచ్చి సమస్యను దాదాపుగా పరిష్కరించిందన్నారు. అప్పటికే ఉన్న కొన్ని జీవోల కారణంగా సమ స్యలు తలెత్తాయని వాటిని అధిగమించేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారు. అధి కారంలో ఉండి కూడా ఇప్పటిదాకా కనీసం ఆ సమస్యను పట్టించుకోని కాంగ్రెస్ నాయకులు నిత్యం పనిచేసే ప్రజా నాయకుడు సుధీర్‌రెడ్డిని విమర్శించడం సిగ్గుచేట న్నారు. అనవసర విమర్శలు మాని ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని హితవు పలికారు. చివరి డీడ్ వచ్చేవరకు ఎమ్మెల్యే బాధితుల వెంట ఉంటారన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ యూత్ జిల్లా అధ్యక్షుడు మాధవరం నర్సింహారావు

ఎవరూ అధైర్య పడవద్దని కోరారు. ఈ సమావేశంలో యూత్ నాయకులు బత్తుల నాగార్జున గౌడ్, ఉజ్జిని హరీష్‌రావు, మేకల శ్రీకాంత్, సాయి పాల్గొన్నారు.

SAKETA DEGREE COLLEGE
Affiliated to Osmania University
SBI Lane, Near Brilliant School, Dilsukhnagar, Hyd-60.
Ph: 9398940284, 040-24055566
WANTED LECTURERS
Applications are invited following subjects:
★ Computer Applications ★ Commerce
★ Management ★ English ★ Computers ★ Maths
Note : 55% is mandatory in relevant PG
Eligible candidates can mail their resume on or before 5-11-2024
Email : principal.saketa@gmail.com

9న నిర్వహించాల్సిన ఎల్ ఎల్ ఎం పరీక్ష వాయిదా

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 1: ఓయూ పరిధిలో ఈనెల 9న జరగాల్సిన ఎల్ఎల్ఎం పరీక్షను వాయిదా వేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలి పారు. ఆ రోజు జరగాల్సిన పరీక్షను తిరిగి ఈనెల 12న నిర్వహించనున్నట్టు చెప్పారు. పరీక్ష కేంద్రం, సమయంలో ఎటువంటి మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.os mania. ac.inలో చూసుకోవచ్చని సూచిం చారు.

వివిధ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 1: ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష తేదీ లను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రక టనలో తెలిపారు. ఎంఏ ఇంటర్నేషనల్ స్టడీస్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల 6వ తేదీ నుంచి, ఎమ్మెస్సీ అప్లైడ్ న్యూట్రిషన్, ఎమ్మెస్సీ స్పోర్ట్స్ న్యూట్రిషన్ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష లను ఈనెల 14వ తేదీ నుంచి నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరా లను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

బీసీ సంక్షేమ సంఘం పోరాటాల ఫలితమే

మెస్ చార్జీల పెంపు

బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు సత్యం

కాచిగూడ, నవంబర్ 1: జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చేసిన పోరాటాల ఫలితంగా తెలంగాణ ప్రభుత్వం దిగివచ్చి రాష్ట్రంలోని హాస్టళ్ళు, గురుకుల పాఠశాల విద్యార్థుల మెస్ చార్జీలను పెంచిందని..అందుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం కాచిగూ డలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లా డుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మెస్ చార్జీల నిర్ణయంతో రాష్ట్రంలోని హాస్టళ్ళు, గురుకులలో చదువు తున్న 8 లక్షల 50 వేల మందికి ప్రయోజనం చేకూరిందని పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్రంలోని 295 బీసీ కాలేజ్ హాస్టళ్ళు, 321 గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సొంత భవనాలు లేవని, సీఎం రేవంత్‌రెడ్డి విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని వెంటనే సొంత భవనాలను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపా ధ్యక్షుడు చౌటుపల్లి సురేశ్, మురళీకృష్ణ, పండరీనాథ్, సూర్యనారాయణ, జానయ్య, బీసీ నాయకులు పాల్గొన్నారు.

రైల్వే ప్రయాణికులకు భద్రత, భరోసా..

కాచిగూడ,నవంబర్ 1: రైల్వే ప్రయాణికు లకు భద్రత, భరోసా ఇస్తూ, ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు సమకూర్చడమే ధ్యేయమని హైదరాబాద్ డివిజనల్ రైల్వే అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ కె.గోవింద్ రావు అన్నారు. కాచిగూడ స్టేషన్ డైరెక్టర్ కె.బాలాజీ ఆధ్వర్యంలో రైల్వే అధికారులు శుక్రవారం రైల్వేస్టేషన్‌లో మీడియా సమా వేశం నిర్వహించారు. గోవింద్‌రావు, బాలా జీ మాట్లాడుతూ ప్రయాణికుల రద్దీని తట్టు కునేందుకు సిస్టమిక్ మేనేజ్‌మెంట్‌ను నిర్మా రించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొ న్నారు. ప్రస్తుత దీపావళి, ఛట్ పూజ పండు గల సందర్భంగా రైల్వే ప్రయాణికుల రద్దీ గణనీయంగా పెరిగిందన్నారు. అందుకు రైల్వే సంస్థ హైదరాబాద్ డివిజన్ పరిధిలో రద్దీని వ్యవస్థాగతంగా నిర్వ హిందుకు 6 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేశామన్నారు.

దీపావళి సంబురాలు

దాండియా ఉత్సవంలో బతుకమ్మలకు పూజలు చేస్తున్న వీరేంద్రబాబు యాదవ్

ఎల్బీనగర్, నవంబర్1: దీపావళి సంబు రాలను ఎల్బీనగర్ నియోజకవర్గ వ్యాప్తంగా జరుపుకున్నారు. తమ నివాసాల్లో ఉపవాసా లను పాటిస్తూ నోములు చేశారు. ఈ సంద ర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించుకోవడంతో పాటుగా ప్రతి నివా సాల్లో, కార్యాలయాల్లో, షాపుల వద్ద లక్ష్మీ దేవి పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

కందుకూర్: మండలంలో ప్రజలు దీపా వళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వ్యాపార సంస్థలు, షాపు లలో లక్ష్మీ పూజలు నిర్వహించారు. రాత్రికి ఇండ్లు, దుకాణాల ముందు షాపు ఎదుట ప్రమిదలు వెలిగించి, పటాకులు కాల్చారు.

పూజలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు మహేందర్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి

సైదాబాద్: సైదాబాద్ మాతృశ్రీ కాలనీ లోని ఎస్‌వీవీ హైస్కూల్‌లో దీపావళి వేడుక లను విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ఆవర ణలో లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పటాకులు కాల్చి ఎంతో వేడుకలను జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన సైదాబాద్ డివిజన్ కార్పొ రేటర్ కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి మాట్లా డుతూ భవిష్యత్ కాలమంతా చిన్నారులదే కావడంతో విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి, సంప్రదాయాలు, క్రీడలు వంటి అనేక అంశాల్లో ఎస్‌వీవీ హైస్కూల్ యజ మాన్యం చక్కని అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ, దండియా ఆట పాటలతో దీపా వళి సంబురాలను ఘనంగా జరుపుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీవీ హైస్కూల్ కరస్పాండెంట్ వీరేంద్రబాబు యాదవ్, సినీనటి పూజిత, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్తకాపు రవీందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నింబోలిఅడ్డాలో సదర్ వేడుకలు

దున్నపోతుల విన్యాసాలను తిలకిస్తున్న మాజీ మంత్రి కృష్ణయాదవ్, రమేశ్‌యాదవ్

కాచిగూడ, నవంబర్ 1: తెలంగాణ సంప్ర దాయాలకు యాదవ సోదరులు నిర్వహించే సదర్ వేడుకలు ప్రతీకగా నిలుస్తాయని మాజీ మంత్రి కృష్ణయాదవ్ అన్నారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి కన్నె రమే శ్‌యాదవ్ ఆధ్వర్యంలో నింబోలిఅడ్డాలో ని ర్వహించిన సదర్ ఉత్సవాలను పురస్కరించు కుని వివిధ రకాల దున్నపోతుల విన్యాసాల కు కార్పొరేటర్లు హాజరై తిలకించారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ కార్పొరేటర్ ఉమ రమేశ్‌యాదవ్, శంకర్‌యాదవ్, యాదవ సం ఘం అధ్యక్షుడు బాబురావుయాదవ్, ఆర్.లక్ష్మణ్‌యాదవ్, డాక్టర్ గౌతంరావు, జగ్గుయాదవ్, మహేందర్ యాదవ్, శ్రీనివా స్‌యాదవ్, పాండుయాదవ్, జగ్గుయాదవ్, మురళీ, మల్లేశ్, సురేశ్, ఓం ప్రకాశ్, శ్రీశైలం, రవియాదవ్, సుభాశ్‌పటేల్, నర్సింగ్‌యాద వ్‌తో పాటు నేతలు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్టు

హయత్‌నగర్, నవంబర్ 1 : గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను మహేశ్వరం ఎస్ఓటీ పోలీసులు, హయత్‌నగర్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి పట్టుకున్న ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వారి వద్ద 11 కిలోల ఎండిన గంజాయి, బైక్‌తోపాటు 2 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రానికి చెందిన నిశాంత్ బిస్వాస్, నీలు నీలకంఠ సాగరియా, ఘవంకర్ దేవరీ, హైదరాబాద్‌కు చెందిన కమల్ ముఠాగా ఏర్పడి ఒడిశా రాష్ట్రం నుంచి గంజాయిని తీసుకొచ్చి హైదరాబాద్‌లో విక్రయిస్తుంటారు. పక్కా సమాచారం మేరకు ఎస్ఓటీ మహేశ్వరం పోలీసులు, హయత్‌నగర్ పోలీసులతో కలిసి గత నెల 30న హయత్‌నగర్‌లోని బావర్చి హోటల్ వద్ద గంజాయిని తరలిస్తుండగా నిశాంత్ బిస్వాస్, నీలకంఠ సాగరియాను అదుపులోకి తీసుకున్నారు. నీలకంఠ సాగరియాపై హైదరాబాద్‌లోని గోల్కొండ పోలీస్ స్టేషన్‌లో కేసు, ఒడిశాలోని మల్కాజిగిరి ఠాణాలో 7 కేసులు నమోదై ఉన్నాయి. ఘవంకర్ దేవరీపై ఒడిశా రాష్ట్రం ఆఫ్ సుక్మా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మరో ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించారు.

మహిళ మెడలో పుస్తెలతాడు చోరీ

హయత్‌నగర్, నవంబర్ 1 : బైక్‌పై వచ్చిన దుండగులు మహిళ మెడలో పుస్తెలతాడును తెంపుకుని పరారైన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, తొర్రూర్‌కు చెందిన మేకం బాలమ్మ దీపావళి పండుగ కోసం తొర్రూర్ మెయిన్ రోడ్డులోని దుకాణంలో దీపాలు కొనుగోలు చేసేందుకు వెళ్లింది. తిరిగి ఆమె ఇంటికి వెళ్తుండగా గుర్తుతెలియని వ్యక్తి ఆమె మెడలోని 42 గ్రాముల పుస్తెలతాడును తెంపుకుని పరారయ్యాడు. విషయం తెలుసుకున్న వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి, సిబ్బందితో కలిసి బాధితురాలిని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అనాథ ఆశ్రమంలో పటాకుల పంపిణీ

దీపావళి పండుగ సందర్భంగా అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్‌గౌడ్ సేవా కార్యక్రమం నిర్వహించారు. గురువారం మలక్‌పేట బధిరుల అనాథ ఆశ్రమంలోని విద్యార్థులకు పటాకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సురేందర్, ప్రకాశ్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కందుకూర్, నవంబర్ 1: కొత్తగూడలో చీమల అన సూయ మరణించడంతో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు పిట్టల పాండుముదిరాజ్, కాకి దశరథ ముదిరాజ్ ఆమె భౌతిక కాయానికి నివాళులర్పించారు. కుమారుడు శేఖర్‌కు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. సంఘం నాయకులు బాలేశ్‌ముదిరాజ్, వెంకటేశ్‌ముదిరాజ్, డాక్టర్ జంగయ్యముదిరాజ్, సురేందర్‌ముదిరాజ్, ఉదయముది రాజ్, శేఖర్‌ముదిరాజ్, శ్రీశైలంముదిరాజ్, యాదయ్యము దిరాజ్, నరేందర్‌ముదిరాజ్, హరికృష్ణముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, లింగముదిరాజ్, మాజీ ఉప సర్పంచ్ తాళ్ల పద్మమ్మ, ముదిరాజ్ మహాసభ నాయకులు పాల్గొన్నారు

నూతన నియామకం

వేణుకు నియామక పత్రాన్ని అందజేస్తున్న ఆనంద్‌గౌడ్

ఆర్కేపురం, నవంబర్ 1 : రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధిగా, మీడియా ఇన్‌చార్జిగా బీబీఆర్.వేణు నియమితులయ్యారు. ఈ మేరకు ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు గంధ మల్ల ఆనంద్‌గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ రాష్ట్రంలో ఓబీసీ మోర్చా బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులైన వారికి అందేలా చూస్తానని తెలిపారు. తనకు అప్పగించిన ఈ పదవికి తగిన న్యాయం చేస్తాన న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని పేర్కొన్నారు. పదినెలల కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ప్రజలు పూర్తిగా విసిగిపో యారని విమర్శించారు. తన నియామకానికి సహకరించిన డా.లక్ష్మణ్, కిషన్‌రెడ్డి, బండి సంజయ్, పైడి రాకేశ్‌రెడ్డి, బొక్క నరసింహారెడ్డి, రాధాధీరజ్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌గౌడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యాదవసేవా సంఘం ప్రతినిధులు

కాచిగూడ, నవంబర్ 1: యాదవసేవా సంఘం ఆధ్వర్యంలో గత 17 ఏండ్లుగా నా రాయణగూడలో నిర్వహించే సదర్ సమ్మేళన స్వాగత వేదిక వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు సంఘం ప్రతినిధులు సి.వినోద్‌యాదవ్, మదన్‌యాదవ్, వెంకటేశ్‌యాదవ్, సు రేశ్‌యా దవ్, ప్రవీణ్‌యాదవ్, అనిల్‌యాద వ్, లల్లూయాదవ్, రవియాదవ్, అశోక్‌యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా యాదవసేవా సంఘం ప్రతి నిధులు సమ్మేళన స్వాగత వేదిక వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనం తరం వారు మాట్లాడుతూ.. రేపు నారాయణగూడ లో నిర్వహించే సదర్ ఉత్సవాలకు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ముఖ్య మం త్రి రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, నగర మేయర్ విజయ లక్ష్మి, రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్‌యాదవ్, డాక్టర్ లక్ష్మణ్, పా ర్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, రఘు నందన్‌రావు, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, దానం నాగేందర్, రాజాసింగ్ తోపాటు నగరంలోని కార్పొటర్లు